క్లుప్తంగా

రేపు సామూహిక ధ్యానం

భానుపురి : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం శ్రీ అరవింద కేంద్రం వెదిరే రామ్మోహన్ రెడ్డి రోడ్డులో సామూహిక ధ్యాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు శ్రీ అరబిందో సొసైటీ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్ సెక్రటరీ కొల్లు మధుసూదన్ రావు, జాయింట్ సెక్రటరీ పర్వతం శ్రీధర్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి హాజరు కానున్నారని పేర్కొన్నారు.

రేపు కంటి వైద్యశిబిరం

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో జనవరి ఒకటో తేదీన వరంగల్‌కు చెందిన మాక్స్ విజన్ శరత్ లేజర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్ రెడ్డి, సుధగాని నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిపే వైద్యపరీక్షలకు పెన్షనర్లు తమ హెల్త్ కార్డును వెంట తెచ్చుకోవాలని వారు కోరారు.

ధనుర్మాస పూజలు


దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శనివారం 15వ రోజు గోదాదేవి అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో పూజలు జరిపారు. కార్యక్రమంలో అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

గణిత ఒలింపియాడ్‌లో ప్రతిభ


ర్యాంకులు సాధించిన విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : రామానుజన్ గణిత అకాడమీ రామచంద్రాపురం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత ఒలింపియాడ్ ఫైనల్ లెవల్ పోటీల్లో జయ ఐఐటీ ఒలింపియాడ్ పాఠశాల నుంచి 8 మంది విద్యార్థులు జాతీయ, జిల్లా స్థాయి ర్యాంకులను సాధించారు. 6వ తరగతి నుంచి జిల్లా మొదటి ర్యాంకు బి.రామ్‌సాయి, 7వ తరగతి నుంచి జిల్లా మొదటి ర్యాంకు వై వీక్షణ, 8వ తరగతి నుంచి ఆల్ ఇండియా మొదటి ర్యాంకు పిట్టల షన్ముఖ ప్రత్యుష్, జిల్లా మొదటి ర్యాంకు కె.కార్తికేయ శ్రీవాత్సవ్, జిల్లా రెండవ ర్యాంకు వి.వైష్ణవి, 9వ తరగతి నుంచి ఆల్ ఇండియా రెండవ ర్యాంకు రంగను హాస్, 10వ తరగతి నుంచి జిల్లా మొదటి ర్యాంకు జి. అభినవ్‌రెడ్డి, జిల్లా రెండవ ర్యాంకు రితిన్‌శెట్టి సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యాంశాలపై రంగోలి ప్రదర్శన


ముగ్గు రూపంలో పాఠ్యాంశాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జన్య సైంటిఫిక్ రంగోలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నకిరేకంటి రవి మాట్లాడారు. జన్య ఫౌండేషన్ సువెన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమకూర్చిన అభ్యసన పరికరాల ద్వారా విద్యార్థులు నేర్చుకున్న పాఠ్యాంశాలను ముగ్గుల రూపంలో ప్రదర్శించినట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో అవగాహన శక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జన్య ఫౌండేషన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, జన్య సభ్యులు శివ, అక్బర్ పాల్గొన్నారు.

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పట్టణ కమిటీ ఎన్నిక

కోదాడఅర్బన్ : తెలంగాణ రాష్ట్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కోదాడ పట్టణ అధ్యక్షుడిగా సోమపంగు రవికుమార్ నియమితులయ్యారు. ఈమేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య పంపిన నియామక పత్రాన్ని ఆ సంఘం రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు, కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింత బాబుమాదిగ శనివారం కోదాడలో ఆయనకు అందజేశారు. అదేవిధంగా కమిటీ ఉపాధ్యక్షులుగా కలకొండ శ్రీను, కుడుముల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా కాంపాటి రామకృష్ణను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సుందర్‌బాబు మాదిగ, గుండెపంగు రమేష్, స్వామి పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు


చివ్వెంల : దురాజ్‌పల్లి గ్రామంలో దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్


సూర్యాపేట : దరఖాస్తు ఫారాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రియాంక


మద్దిరాల : మామిళ్లమడవలో గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు, అధికారులు

- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు
- కొనసాగుతున్న గ్రామ సభలు

చివ్వెంల : ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అధికారులకు సూచించారు. శనివారం దురాజ్‌పల్లిలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా క్యూలో ఉన్న వెంకమ్మ అనే మహిళ దరఖాస్తును ఆయన పరిశీలించారు. అర్హత ఉన్న అన్ని పథకాలను టిక్ చేయాలని, కరెంట్ 200 యూనిట్ల కన్న తక్కువగా వాడుతున్న వారు తమ ఇంటి కరెంట్ బిల్లు నంబర్‌ను దరఖాస్తులో రాయాలని అన్నారు. తెల్లరేషన్ కార్డు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సూర్యాపేటలో ప్రశాంత వాతావరణంలో ప్రజాపాలన కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సూర్యాపేట : సూర్యాపేటలో ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను కార్యాలయాల్లో భద్రపర్చిన విధానాన్ని అదనపు కలెక్టర్ ప్రియాంక శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, ఆర్‌ఓ జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

ప్రజాపాలనను వినియోగించుకోవాలి

పెన్‌పహాడ్ : ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ప్రియాంక అన్నారు. శనివారం సింగారెడ్డిపాలెంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను పరిశీలించారు. ధర్మాపురం గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని జెడ్పీ సీఈఓ సురేష్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, మండల ప్రత్యేక అధికారులు రాంపతి, రమేష్, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఏఓ కృష్ణసందీప్, విద్యుత్ ఏఈ పావని, ఎంపీఓ నరేష్, ఏపీఓ రవి, ఏపీఎం అజయ్‌నాయక్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోసమే గ్యారంటీ పథకాలు

అర్వపల్లి : పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.


పెన్‌పహాడ్ : తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

శనివారం జాజిరెడ్డిగూడెంలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సభలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, డీఆర్‌డీఓ ఎస్. కిరణ్‌కుమార్, డీఏఓ రామారావునాయక్, ఎంపీడీఓ ఉమేష్, తహసీల్దార్ శ్రీనివాసులు, సర్పంచ్ ఉషారాణి, ఎంపీటీసీ నర్సింగ నాగమ్మశ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న, అనురాధ, డీసీసీ ఉపాధ్యక్షుడు యోగానందచారి, రాజేందర్ రెడ్డి, మోరపాక సత్యం పాల్గొన్నారు.

ప్రజాపాలనలో పేదలందరికీ సంక్షేమ పథకాలు

తుంగతుర్తి : ప్రజాపాలనలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. శనివారం రావులపల్లి, మానాపురం గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీడీఓ భీంసింగ్, ఎంఈఓ బోయిని లింగయ్య, ఆర్‌ఐ రవీందర్‌రెడ్డి, ఏపీఎం నర్సయ్య, సర్పంచ్‌లు వయ్య యాదమ్మ, బానోతు లీలమ్మ, ఎంపీటీసీ లకావత్ మంగ్తి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధకిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నాగారం : పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం వర్ధమానుకోట, ఫణిగిరి గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్, పీఆర్‌ఈఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ జి.శోభారాణి, పీఆర్ డీఈఈ కొండయ్య, సర్పంచ్‌లు బోయిని శోభలింగమల్లు, గట్టు నర్సింహారావు, ఎంపీటీసీలు ఈరేటి స్వప్నఅంజయ్య, జంపాల శోభరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ చందన, విద్యుత్ ఏఈఈ మహేంద్రకుమార్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు పాల్గొన్నారు.


అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేలు

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి : ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి కోరారు. శనివారం కేఆర్‌కే తండా, గుండెపురి గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలను ఏర్పాటు చేసి మాట్లాడారు. కేఆర్‌కే తండాలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ కె.ఉమేష్, డీఈఈ కె.నగేష్, ఎంఈఓ శాంతయ్య, పీఆర్‌ఏఈ రవికుమార్, పంచాయతీ సెక్రటరీ సరిత, గుండెపురిలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ రమణారెడ్డి, మండల పంచాయతీ అధికారి మారయ్య, కోశాధికారి వెంకటేశ్వర్లు, ఏఈఓ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ పాక రేణుక, ఎంపీటీసీ జిమ్మిలాల్, కార్యదర్శి మంగ పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : గ్రామాల్లో ప్రజలు ప్రజాపాలన సభలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేక అధికారి శిరీష అన్నారు. శనివారం బాలెంల, సోలిపేట గ్రామాల్లో సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు.

మద్దిరాల : గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం శనివారం 3వ రోజు కొనసాగింది. అధికారులు మామిళ్లమడవ, జి.కొత్తపల్లి, తూర్పుతండా గ్రామాల్లో గ్రామ సభలను ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సరోజ, ఏఓ వికాస్ పాటిల్, విద్యుత్ ఏఈ మేఘన, ఎంపీఓ రాజేష్, సర్పంచ్ బొబ్బిలి నర్సమ్మ, కోమలి పాల్గొన్నారు.


నూతనకల్ : పెదనెమిలలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

నూతనకల్ : గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలను అందించాలని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం పెద నెమిల, కొత్తతండా, వెంకెపల్లి, చిల్పకుంట్ల గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. శ్రీనివా సరావు, ఎంపీడీఓ ఇందిర, సర్పంచ్‌లు కొంపెల్లి రాంరెడ్డి, మరాటి రామస్వామి, మాతంగి సోమనర్సమ్మ పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరిన గ్రామ సభలు

ఆత్మకూర్ (ఎస్) : ప్రజా పాలన గ్రామసభల్లో భాగంగా ఆత్మకూరు, కందగట్ల, తుమ్మల పెన్‌పహాడ్, నెమ్మికల్‌లో అధికారులు శనివారం మూడో రోజు గ్రామ సభలు నిర్వహించారు. ఆత్మకూరులో జరిగిన గ్రామ సభకు మాజీ మంత్రి దామోదర్ రెడ్డి హాజరై లబ్ధిదారులతో మాట్లాడారు. కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారులు వెంకట్ రెడ్డి, నాగేంద్ర శర్మ, ఎంపీడీఓ మల్సూర్ నాయక్, తహసీల్దార్ కృష్ణయ్య, డిప్యూటీ తహసీల్దార్ పుష్ప, ఎంపీఓ సంజీవ, ఏఓ దివ్య, సర్పంచ్‌లు వీరారెడ్డి, శేషమ్మ పాల్గొన్నారు.

చివ్వెంల : పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రంగరావు, ఎంపీడీఓ లక్ష్మి అన్నారు. శనివారం వాల్యతండా, జగనాతండా, పాండ్యానాయక్‌తండా, రాజుతండా గ్రామాలో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శిరీష, జ్యోతి, ఎంపీటీసీ వేములపల్లి వాసుదేవరావు పాల్గొన్నారు.


ఆత్మకూర్ (ఎస్) : దరఖాస్తుల స్వీకరణను పరిశీలిస్తున్న ఆర్డీఆర్


తుంగతుర్తి : మానాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్


బాలెంలలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు


కేఆర్‌కే తండాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు


నాగారం : వర్ధమానుకోటలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే


చివ్వెంల : జగనాతండాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలి

తిరుమలగిరి : ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని టీఎస్‌యూటీఎఫ్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షుడు చల్లగుండ్ల సోమయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేరుకపోయిన పాత బకాయిలను ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. మన ఊరు –మన బడి కింద ప్రభుత్వ పాఠశాలలకు టాయిలెట్లు, వంట గదులు, తరగతి గదులు, వాటర్ ట్యాంకులకు లక్షల రూపాయల నిధులు కేటాయించారని, కానీ టాయిలెట్లు శుభ్రం చేయడానికి స్కావెంజర్‌ను నియమించలేదని తెలిపారు. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం ప్రతి పాఠశాలకు స్కావెంజర్‌లను నియమించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్.సోమయ్య పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

ఆత్మకూర్ (ఎస్) : తాటిచెట్టు పైనుంచి జారిపడడంతో గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన నెమ్మికల్లులో శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం.. నెమ్మికల్ గ్రామానికి చెందిన జెరిపోతుల శ్రీను వృత్తి రీత్యా శనివారం తాటిచెట్టు ఎక్కుతుండగా మోకు జారడంతో పైనుంచి జారీపడ్డాడు. దీంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో శ్రీనును చికిత్స నిమిత్తం సూర్యాపేట హాస్పిటల్‌లో చేర్పించారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా భిక్షపతి గౌడ్


నియామకపత్రం అందుకుంటున్న భిక్షపతి గౌడ్

భానుపురి : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ఖమ్మంపాటి భిక్షపతి గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ హైదరాబాద్‌లోని ఆ సంఘం కార్యాలయంలో శనివారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భిక్షపతి గౌడ్ మాట్లాడారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిళ్లై, యువజన సంఘం అధ్యక్షుడు మట్ట రాజు యాదవ్, కార్యదర్శి భిక్షపతిలకు కృతజ్ఞతలు తెలిపారు.

మృతుడికి నివాళి

మద్దిరాల : మద్దిరాల మండల పరిధిలోని జి.కొత్తపల్లి గ్రామానికి చెందిన వరికుప్పల వెంకటరామయ్య శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో అతడి మృతదేహాన్ని జెడ్పీటీసీ కన్న సురాంభ వీరన్న గౌడ్ సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట బొబ్బిలి ఉప్పలయ్య, వెంకన్న, నర్సయ్య, నాయకులు, తదితరులు ఉన్నారు.

సీనియర్ నాయకురాలి మృతికి నివాళి

అర్వపల్లి : మండల పరిధిలోని వేల్పుచెర్ల గ్రామానికి చెందిన తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖమ్మంపాటి నరేష్ నాయనమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు ఖమ్మంపాటి సోమక్క శనివారం అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ కె. కరుణాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు సంపతి కిరణ్, గైగుళ్ల అశోక్, కె.సాంబయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.

రామ మందిర వేడుకలు జరుపుకోవాలి

సూర్యాపేట : అయోధ్య శ్రీరామ మందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని జనవరి 22న ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలని సూర్యాపేట జిల్లా సంయోజక్ పర్వతం శ్రీధర్ కుమార్ తెలిపారు. శనివారం సూర్యాపేట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అయోధ్యలో విశేషంగా పూజలందుకున్న పవిత్ర అక్షింతలను అన్ని గ్రామాలకు ఇప్పటికే చేరవేసినట్లు తెలిపారు. ఇంటింటికీ అక్షింతలతో పాటు రామ మందిర చిత్రపటం, నివేదన పత్రం అందజేయడం కోసం సుమారు 1000 మంది రామభక్తులు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తీర్థ క్షేత్ర ట్రస్ట్ జిల్లా సహ సంయోజక్ తోట గణేష్, నగర సంయోజక్ గట్ల సోమయ్య,


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్

జిల్లా సభ్యులు మహేశ్వరం రవి చంద్ర, పసునూరి దినేష్ బాబు, ఈగ దయాకర్ గుప్తా, పల్స సైదులు, నాగవెల్లి ప్రభాకర్, నాగవెల్లి దశరథ, బైరు విజయకష్ణ, గజ్జల వెంకటరెడ్డి, మొరిశెట్టి రామ్మూర్తి, పోతుగంటి రామారావు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా


పర్సాయపల్లిలో నర్సయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్

అర్వపల్లి : బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ బీసీసెల్ మండల అధ్యక్షుడు మిర్యాల వెంకన్న తండ్రి, సీనియర్ నాయకుడు మిర్యాల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. దీంతో బాధిత కుటుంబాన్ని శనివారం ఆయన పరామర్శించి మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మహేంద్రనాథ్, కొమ్మినేని సతీష్, పందిరి యుగేందర్, బొడ్డు రామలింగయ్యయాదవ్, సురేందర్‌నాయక్, ఉప్పలయ్య, కొప్పుల భరత్‌రెడ్డి, తోట నర్సయ్య, తొట్టె లింగయ్య, పెద్ది శ్రీను, కోటమర్తి మల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యార్థులకు అన్యాయం

తిరుమలగిరి : బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.కిరణ్ అన్నారు. శనివారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొన్నేళ్లుగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా విద్యార్థులందరికీ పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు విడుదల చేయాలని కోరారు. విద్యార్థులందరికీ ఉచితంగా బస్ పాస్‌లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో


మాట్లాడుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

జక్కుల సుధాకర్, లింగస్వామి, సమీర్, యశ్వంత్, సందేష్, అనుసాయి, సందీప్ పాల్గొన్నారు.

వినియోగదారుల సంఘం జిల్లా నాయకుడికి పరామర్శ

అర్వపల్లి : వినియోగదారుల సంఘం జిల్లా నాయకుడు, రిటైర్డు ఉపాధ్యాయుడు సుతారపు కిష్టయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే సామేల్ శనివారం జాజిరెడ్డిగూడెంలో అతడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ, అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మోరపాక సత్యం, నసీర్, గుడిపెల్లి సోమిరెడ్డి, దాసరి సోమయ్య, నర్సింగ కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ పొన్న జగన్నాథం, కుంభం సత్తయ్య, సుతారపు అనిల్, బింగి కృష్ణమూర్తి, మధూకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అటెండెన్స్ సిస్టం పటిష్టంగా అమలు చేయాలి

దురాజ్‌పల్లి : జిల్లాలో ఎంప్లాయీస్ అటెండెన్స్ మేనేజ్మెంట్ సిస్టంను పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా అధికారులు, పర్యవేక్షకులు, ఏఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంకతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. నూతన సంవత్సరంలో అన్ని జిల్లా కార్యాలయాల్లో అటెండెన్స్ మేనేజ్మెంట్ సిస్టంను పటిష్టంగా అమలు చేయాలని, ఆ దిశగా కార్యాలయ సిబ్బంది లాగిన్ అవ్వాలని సూచించారు. సిబ్బంది ఆకస్మిక, ఐచ్చిక సెలవులు, అలాగే ప్రభుత్వ సెలవుల అనుమతులు సిస్టంలో తప్పనిసరిగా నమోదై ఉండాలని సూచించారు. మొదటి దఫా ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపాలిటీల్లో ఈ సిస్టం సిద్ధం చేసి అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ సీహెచ్. ప్రియాంక మాట్లాడుతూ సిస్టం విధివిధానాలు వివరించారు. ఈ కార్యక్రమంలో డీటీఓ రవి కుమార్, డీఈఓ అశోక్, వివిధ శాఖల ఏఓలు, పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రావు

బేటీ బచావో – బేటీ పడావోపై అవగాహన


కేజీబీవీలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు

పెన్‌పహాడ్ : బాలికలకు బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమంపై అవగాహన ఉండాలని మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. సోషల్ మీడియా వల్ల అనర్థాలు, కెరీర్ గైడెన్స్, పోక్సో చట్టం తదితర అంశాలను వివరించారు. బాల్య వివాహాలు, లింగ సమానత్వం గురించి వివరించారు. అనంతరం అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ కుక్కడపు వినోద్, జూలూరి రేవతి, ప్రత్యేక అధికారి ఆసియాజబీన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓను అడ్డుకున్న గ్రామస్తులు

నూతనకల్ : అభయ హస్తం దరఖాస్తు ఫారాలను ప్రతి ఒక్కరికీ అందించాలని కోరుతూ నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామస్తులు శనివారం ఎంపీడీఓ ఇందిరను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అభయ హస్తం పథకాలకు దరఖాస్తు చేసుకోవడం కోసం సుదూర ప్రాంతాల నుంచి తరలివస్తే ఫారాలు ఇవ్వడంలేదని విమర్శించారు. ఫారాలు అందించే వరకు మరోగ్రామానికి వెళ్లనివ్వమని గ్రామస్తులు ఎంపీడీఓ కారు ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా ఎంపీడీ ఓ ఇందిర మాట్లాడారు. గ్రామానికి 800 దరఖాస్తు ఫారాలను అందించామని, మిగిలిన ప్రతి


ఎంపీడీఓ కారును అడ్డుకుంటున్న గ్రామస్తులు

ఒక్కరికీ సాయంత్రంలోగా అందజేస్తామని తెలిపారు. దీంతో గ్రామస్తులు ధర్నాను విరమించారు.

నూతన సంవత్సర వేడుకలు



తుంగతుర్తిలోని డీఆర్ఆర్ఎం పాఠశాలలో కేక్‌కట్ చేస్తున్న విద్యార్థులు

తుంగతుర్తి : నూతన సంవత్సర వేడుకలను మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో శనివారం ముందస్తుగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వర్దెల్లి శ్రీకాంత్, రేణుక, మమత, స్వాతి, శోభ, షాహిన్, సావిత్రమ్మ, ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీసాయి పబ్లిక్ స్కూల్‌లో శనివారం ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బుస్సా సులోచన, ఉపాధ్యాయులు వీరయ్య, సైదులు, హర్ష, లక్ష్మి, రమ్య, మల్లిక, హనీఫా, విద్యార్థులు పాల్గొన్నారు.